రైతులకు వరికోత కష్టాలు

- వేధిస్తున్న కూలీల కొరత
- యంత్రాలకు పెరిగిన డిమాండ్
- ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు


వరిపంట కోస్తున్న యంత్రం (ఫైల్)

మేళ్లచెరువు : మండలంలో యాసంగి పంట కోత సీజన్ మొదలైంది. దీంతో రైతులు వరికోత కష్టాలతో, కూలీల కొరతతో అన్నదాతలు సతమతమవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాలు రాక, స్థానిక యంత్రాలకు గంటకు రూ.2,500లు కిరాయి పెరగడం, కూలీల కొరత పెరగడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక కూలీల కొరతతో పాటు వాతావరణం మార్పులతో రైతులు వరికోత యంత్రాలపై ఆధారపడుతున్నారు. దీంతో యంత్రాల యజమానులు, ఏజెంట్‌లు కొత్త మిషన్లకు రైతుల అవసరాలను బట్టి కిరాయిలు పెంచుతున్నారు. కోతలు ఇప్పుడే మొదలైనప్పటికీ రెండు టైర్ల మిషన్‌కు గంటకు రూ.2500, చైన్‌మిషన్‌కు రూ.3వేలు, నాలుగు టైర్ల మిషన్‌కు రూ.2800 నుంచి రూ.3వేల వరకు వసూలు చేస్తున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచకతప్పడం లేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు. కూలీల కొరత కూడా రైతులను యంత్రాల వైపు మొగ్గు చూపడానికి కారణం అవుతుంది. దీనికి తోడు కూలీలతో కోతలు చేపడితే 15రోజుల వరకు నూర్పిడికి సమయం పడుతుంది. దీంతో వర్షాలు పడితే కోసిన పంట దెబ్బతినే అవకాశం ఉండడంతో రైతులు యంత్రాలతో కోతలు కోయడానికి మొగ్గు చూపుతున్నారు.

మండలంలో 25వేల ఎకరాల్లో వరిసాగు..

మండలంలోని మేళ్లచెరువు, కందిబండ, రామాపురం, కప్పలకుంటతండా, నల్లబండగూడెం, మంగళికుంటతండా, హేమ్లాతండా, యర్రగట్టుతండా, వెంకట్రామాపురం, వేపలమాధవరం, రేవూరు గ్రామాల్లో వరిసాగు సుమారు 25వేల ఎకరాల్లో సాగుచేస్తున్నారు. సమయానికి కూలీలు దొరక్క దొరికిన సమయం ఎక్కువ పట్టడంతో పాటు వారికిచ్చే కూలీ రేట్లు రెండింతలు పెరిగింది. దీంతో రైతులు వరికోతలకు యంత్రాలపై ఆధారపడక తప్పడంలేదు.

యంత్రాల చార్జీలు తగ్గించేలా చూడాలి



వరికోతలు కోసే యంత్రాల అద్దె ధరలను తగ్గించాలి. కూలీల కొరత కారణంతో యంత్రాల వైపు మళ్లితే వాటి ధరలు యేటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ధరలు భారమైనా యంత్రాలతో కోతలు కోయించక తప్పడం లేదు. యంత్రాలతో వరికోతలు కోసే రైతులకు ప్రభుత్వం సాయం అందించాలి.

– ధరావత్ సక్యానాయక్, హేమ్లాతండా

ఉపాధిహామీతో లబ్ధి చేకూరేలా చూడాలి



పంటలను సాగు చేస్తున్న రైతులకు పంట ఉత్పత్తికి అవసరమైన పనులను ఉపాధిహామీ ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలి. వరి నాట్లు వేసేందుకు అవసరమైన కూలీలు లేదా యంత్రాలు, కోత యంత్రాలకు చెల్లించే మొత్తాన్ని ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు చెల్లిస్తే భారం తగ్గి వారి జీవన స్థితి మెరుగుపడుతుంది.

– వట్టిపు సైదులు, సీపీఎం మండల కార్యదర్శి

హోరాహోరీగా కొనసాగుతున్న ఎద్దుల పందేలు

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎద్దుల పందేలు ఆదివారం రెండో రోజు హోరాహోరీగా సాగాయి. జతపండ్ల గిత్తల విభాగం పోటీలను మండల పీఏసీఎస్ చైర్మన్, వైస్‌చైర్మన్ రామచంద్రయ్య, బాబునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన సాగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, బొబ్బా సీతారామిరెడ్డి, మాఘం నరసింహారావు, బొబ్బా రవీందర్‌రెడ్డి, సుంకా చౌదరిరెడ్డి, భద్రారెడ్డి, నాగుల్‌మీరా, జమీల్, అచ్చయ్య, సామేలు, వెంకటనారాయణ పాల్గొన్నారు.


ఎద్దుల పందేలు ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ బాబునాయక్

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

కోదాడఅర్బన్ : నూతన పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ సీపీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు కనీస పెన్షన్ హామీ పెన్షన్ భద్రత భరోసా లేని సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసే వరకు ఉద్యమ పోరుబాటలో భాగంగా ఏప్రిల్ 16న పెన్షన్ కాన్సిట్యూషన్ మార్చ్ పేరిట అన్ని జిల్లా కేంద్రాలలో ర్యాలీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న హైదరాబాద్‌లో సీపీఎస్ రద్దు కోసం రాజకీయ రణరంగ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న అన్ని రాష్ట్రాల ఉద్యోగులతో కలిసి ఢిల్లీలో పింఛన్ శంఖనాథ్ జరుపున్నట్లు తెలిపారు. కాలయాప చేయకుండా కేంద్రం వెంటనే పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు సరికాదన్నారు. ఈ ఉద్యమ కార్యచరణలో సీపీఎస్ బాధిత ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్లుప్తంగా

'ఇంటింటికి బీజేపీ' పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పల్లెపల్లెకు ఓబీసీ – ఇంటింటికి బీజేపీ కార్యక్రమ పోస్టర్‌ను ఆదివారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంబళ్ల నరేష్‌గౌడ్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రభుత్వం ఓబీసీల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ ఓబీసీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.కృష్ణయ్య, డి.సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్, లక్ష్మణ్, కల్యాణ్, రవికుమార్, సురేష్, రాధాకృష్ణ, రవి, పిచ్చయ్య, వీరబాబు, పవన్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మైహోం పరిశ్రమ అధికారులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి జెడ్పీ పాఠశాలలో ఆదివారం మైహోం సిమెంట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పరిశ్రమ హెడ్ శ్రీనివాసరావు, జీఎం జగన్నాథరావు ప్రారంభించారు. ఖమ్మం పట్టణానికి చెందిన క్యూర్ హాస్పిటల్ వైద్యులు గ్రామస్తులకు జనరల్, ఆర్థో, గైనకాలజీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి, ఉపసర్పంచ్ ఆదిలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కె.వెంకటనారాయణ, నరేష్, నాగిరెడ్డి, శివారెడ్డి, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు గ్రామస్తులు పాల్గొన్నారు.

గౌస్‌కు ఘన నివాళి


గౌస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ గౌస్ ప్రథమ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నాయకులు మార్కొండేయ, సైదులు, అప్సర్, చంద్రయ్య, ఇంతియాజ్, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, సుందరయ్య, రాజేష్, మారయ్య, భరత్, కళావతి, నరేష్, గిరి, తదితరులున్నారు.

5న ఉచిత గుండె వైద్యశిబిరం


కరపత్రాలు విడుదల చేస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఈనెల 5న స్థానిక సర్పంచ్, సాగర్ సిమెంట్స్ పరిశ్రమ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం ఆయన స్థానికంగా వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్‌లోని అపోలో వైద్యులు శిబిరంలో పాల్గొని గుండె పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య, నాయకులు గోలి శ్రీనివాస్, జయరాజు, పాండునాయక్, శివారెడ్డి, సుధాకర్ తదితరులున్నారు.

సువర్ణ లక్ష్మీ దాంపత్య వ్రత దీక్షలు ప్రారంభం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శివాలయంలో సువర్ణలక్ష్మీ దాంపత్య వ్రత దీక్షలు, మాల ధారణ కార్యక్రమాలు ఆదివారం ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామదూత స్వామి వారి ఉపాసకురాలు నాగ నివేదిత మాట్లాడారు. ఈ వ్రతము చేసుకున్న వారి ఇంట్లో దోషాలు తొలిగి విజయాలు చేకూరతాయని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు ఈ వ్రత దీక్షలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వనాథ శర్మ, పవిత్ర, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

మునగాల : పదోతరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం మండలంలో రెండు సెంటర్లలో 299మంది పరీక్షలు హాజరుకానున్నట్లు మండల విద్యాధికారి ఎండీ.సలీమ్‌షరీఫ్ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం నుంచి ఈనెల 13వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం 9.30ని. నుంచి మధ్యాహ్నం 12.30వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు అర్ధ గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి కేంద్రంలో ఎస్ఓ, డీఓలతో పాటు 15మంది ఇన్విజిలేటర్లను, ఇతర శాఖల నుంచి ప్రతి కేంద్రంలో ఒక సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించినట్లు తెలిపారు. ఆర్టీసీ వారి సహకారంతో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం వంటి చర్యలు చేపట్టినట్లు ఎంఈఓ వివరించారు.

చిలుకూరు : నేటి నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా ఎంఈఓ సలీమ్ షరీఫ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మండల వ్యాప్తంగా 398మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నడిగూడెం : నేటి నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఎండీ.సలీంషరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రెండు కేంద్రాలలో పరీక్షలను నిర్వహించనున్నట్లు, మొత్తం 330మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం

కోదాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని 19వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కోళ్ల కోటిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాగ్దాద్, బాజాన్, రామారావు పాల్గొన్నారు.


కోదాడ : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధిచెప్పాలి

కోదాడరూరల్ : మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని టీపీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 19వ వార్డులో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశ వ్యాప్తంగా ప్రజల్లో విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేని బీజేపీ ఆయనపై పార్లమెంట్‌లో అనర్హత వేటువేశారని విమర్శించారు. ఈ సారి రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కొల్లా లక్ష్మీప్రసన్నకోటిరెడ్డి, ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, కత్రి సుబ్బారావు, యాదగిరి, బాజాన్, బాగ్దాద్, రజనీకాంత్, అప్పారావు, శ్రీను ఉన్నారు.

సుదర్శన క్రియతో ప్రశాంతత, ఏకాగ్రత


మాట్లాడుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ ప్రదీప్

గరిడేపల్లి : సుదర్శన క్రియతోనే ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ మేకల ప్రదీప్ అన్నారు. ఆదివారం మండలంలోని గడ్డిపల్లిలో ఆరు రోజులుగా యోగా, ధ్యానం, ప్రాణాయామం, సుదర్శన క్రియపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సుదర్శన క్రియతో ఏకాగ్రత లభిస్తుందని, ఎటువంటి శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు దరిచేరవని, ఆనందంతో ఉత్సాహంగా జీవిస్తారని తెలిపారు. సుదర్శన క్రియ ఒత్తిడిని నిర్మూలించి అలసటను దూరం చేస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రపంచంలోని 182 దేశాల ప్రయోజనాలు పొంది తమ జీవితాలను ఆనందసాగరంలో పంచుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల శ్రవంతి, డైరెక్టర్ బచ్చు కృష్ణయ్య అత్తి శ్రీను, నగేష్, నాగేశ్వర్‌రావు, శ్రీను, వీరయ్య, వినయ్, సైదులు, బచ్చు లక్ష్మి, రామినేని లక్ష్మి, నిర్మల, మంజుల ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం పండుగ

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్‌నగర్, గోవిందపురంలో గల సీఎస్ఐ చర్చిల ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువజనులు, మహిళలు ఈతమట్టలతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ.. సువార్తను ప్రకటిస్తూ యేసు ప్రభువు మన పాపాలను క్షమించుటకు పరలోకం నుంచి భూలోకమునకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో దైవజనులు, సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


తిలక్‌నగర్‌లో మట్టలతో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

భవన నిర్మాణ పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

కోదాడఅర్బన్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల పనులను ఆదివారం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా మినరల్ డెవలప్‌మెంట్ నిధులతో డీఎంఎఫ్‌టీ రూ.30లక్షల నిధులతో ఈ గదులను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఆయనతో పాటు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కాంట్రాక్టర్ ఒంటిపులి శ్రీనివాసరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిలుకూరు : మండలంలోని ఆర్లెగూడెం గ్రామంలో ఆదివారం రేషన్‌డీలర్ల సంఘం క్యాలెండర్‌ను కోదాడ ఐఎంజీ పాయింట్ అధ్యక్షుడు సాగర్ల శివరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రేషన్‌డీలర్ల కమీషన్‌ను పెంచాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి నాగమణి చినరాములు, ఎంపీటీసీ గువ్వల జయమ్మనాగేశ్వరరావు, అల్లి బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కోదాడ ఐఎంజీ పాయింట్ అధ్యక్షుడు శివరాం, డీలర్లు

సర్వాయి పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయం

హుజూర్‌నగర్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమని పలువురు గౌడ సంఘం నాయకులు కొనియాడారు. ఆదివారం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్లో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జె.శ్రీనివాస్, జి.రాబాబు, టి.వెంకన్న, జి.అర్జున్, వి.నాగరాజు, డి.ఎల్లయ్య, హుస్సేన్, గోవింద్, సాయిరాం, వీరబాబు, ఉదయ్, నరేష్ పాల్గొన్నారు

కోదాడఅర్బన్ : పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ రోడ్డులోని పాపన్న చౌరస్తాలో ఆయన చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా పాపన్న వర్ధంతిని నిర్వహించాలని ప్రకటించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో సర్దార్ పాపన్న విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, ఎంపీటీసీ చిన్న మధు, కౌన్సిలర్ అపర్ణవెంకట్, అక్కయ్యగౌడ్, రవి, మల్లయ్య, లక్ష్మణ్, వెంకటేష్, ఎల్లయ్య ఉన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జై గౌడ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురగాని లింగయ్యగౌడ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జై గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.


కోదాడఅర్బన్ : సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు కాసాని శ్రీనివాసరావు, మిర్యాల గుర్వయ్య, లక్ష్మీనారాయణగౌడ్, సోమగాని రవి, గుడిపూడి వెంకటేశ్వర్లు, అశోక్, వీరగోవిందు, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దళిత, బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్ మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ బహుజనులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పన్నెండు కులాలను ఏకం చేసి 32కోటలను జయించి ఆ కోటలకు బహుజనులను రాజులను చేసి సుభిక్షమైన పాలనను అందించారని అన్నారు. కార్యక్రమంలో సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు వీరబాబుగౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బొల్లెపల్లి రామనాథంగౌడ్, నాయకులు మామిడి వెంకటేశ్వర్లుగౌడ్, మండవ నాగేశ్వర్‌రావుగౌడ్, తెలబాటి శ్రీనివాస్ గౌడ్, తుమ్మలపల్లి సైదయ్యగౌడ్, ఆనంద్‌బాబు, గుండు వెంకన్న, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, పురుషోత్తం, బక్కయ్య, సైదాహుస్సేన్, రవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, తదితరులున్నారు.


హుజూర్‌నగర్ : సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నడిగూడెం : రత్నవరంలో పాల్గొన్న నాయకులు


చిలుకూరులో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న లింగయ్యగౌడ్


గరిడేపల్లి : పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న నదియా శ్రీనివాసన్

నడిగూడెం : పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జ్ నదియా శ్రీనివాసన్ కోరారు. ఆదివారం తెలంగాణ ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మహిళా మోర్చా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్పిడి చేసి, దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇన్‌చార్జ్ పరిణీత, అధ్యక్షురాలు బుర్రా శకుంతల, కన్వీనర్ నూనె సులోచన, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల పాల్గొన్నారు.

ఘనంగా తిరుకల్యాణ మహోత్సవాలు ప్రారంభం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. 5రోజుల పాటు నిర్వహించనున్న తిరుకల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, ఏకాదశి ప్రతినిత్యం, సేవాకాలం అనంతరం తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గండు సైదులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఆలయ ఈఓ లక్ష్మణరావు, యరగాని కిరణ్‌గౌడ్, అర్చకులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.


ఉత్సవాలు ప్రారంభిస్తున్న చైర్మన్, అర్చకులు

పెంచిన టోల్ ధరలను ఉపసంహరించుకోవాలి

కోదాడరూరల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్‌గేట్ ధరలను ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ఆయిల్ ధరలు, కరోనా కాలంలో జరిగిన నష్టంతో ఇంకా కోలుకోలేదని, కేంద్రం పెంచిన టోల్ చార్జ్‌ను వెనక్కి తీసుకోకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన అన్నారు.

దళిత బంధు అమలు చేయాలి

నేరేడుచర్ల : దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కందులవారిగూడెంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళిత బంధు, గిరిజన బంధు ఏర్పాటు చేయడం హర్షనీయమని, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారందరికి ఆ పథకాలను అమలు చేయాలన్నారు. బీసీల కోసం బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాగయ్య, కలింగం, శ్రీనివాస్, రజనికాంత్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

కోదాడఅర్బన్ : పట్టణానికి చెందిన ముస్లిం అనాథ బాలికలకు ముస్లిం మైనార్టీ నాయకుడు ఎస్‌కె నయీం ఆదివారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇద్దరు ఆడపిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయి తాత సంరక్షణలో పెరుగుతున్న నేపథ్యంలో సాయం అందజేసినట్లు తెలిపారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన దొంతగాని లక్ష్మమ్మ హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికయ్యారు. దీంతో ఆదివారం గ్రామంలో ఎంపీటీసీ చీకూరి రాజారావు గౌడ కులస్తులతో కలిసి ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సోమయ్య, కోటయ్యగౌడ్, వెంకటరాములు, పుల్లయ్యగౌడ్, లీలావతి పాల్గొన్నారు.

సాయిశర్మకు మహానంది ఉగాది జాతీయ పురస్కారం


పురస్కారం అందుకుంటున్న సాయిశర్మ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన అర్చకుడు శ్రీబాణాల సాయిశర్మ మహానంది 2023 పురస్కారం అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో తెలుగు వెలుగు సాహితీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పురోహిత వాస్తు జోతిష్య ప్రతిష్ఠ సేవారంగంలో చేసిన సేవలకుగాను తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు మోహనరావు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్రాచార్యులు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు శాఖల అధ్యక్షులు అనిల్‌కుమార్‌శర్మ, వెంకటరమణ, పోలోజు కుమార్, శాంతి కృష్ణఆచార్య, భాస్కరాచారి ఉన్నారు.

కవి, రచయిత శ్రీనివాస్‌కు పురస్కారం

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత కర్ల శ్రీనివాస్ మహానంది ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో తెలుగు వెలుగు సామితీ వేదిక ఆధ్వర్యంలో పురస్కారాన్ని దైవజ్ఞశర్మ బ్రహ్మశ్రీ, డాక్టర్ కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్థానికంగా మాట్లాడారు. సాహిత్యరంగానికి అందిస్తున్న సేవలకుగాను ఉగాది పురస్కారం దక్కినట్లు తెలిపారు. కాగా పలువురు కవులు, కళాకారులు శ్రీనావాస్‌ను అభినందించారు.

దామోదరాచార్యులకు అర్చకరత్న అవార్డు

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన పూజారి ముడుంబై దామోదరాచార్యులు అర్చకరత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఉగాది పురస్కారాల్లో భాగంగా ఆదివారం సూర్యాపేటలో శ్రీరామ డిజిటల్స్, శ్రీ వైష్ణవ సేవా సంఘం వారు అవార్డు అందజేసినట్లు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న దామోదరాచార్యులు